# వైకల్యం

- ఎస్.ఎస్.వి.ఎ.కె.కుమార్

"ఏమైందిరా? ఎందుకు ఏడుస్తున్నావ్?" ఏడుస్తూ ఇంట్లోకి వస్తున్న తన కొడుకును ప్రశ్నించింది అర్చన.

అమ్మ అడిగిన ప్రశ్నకు దుఃఖం పొంగి ఏడుపు మరింత పెరిగింది.

"ఎందుకు ఏడుస్తున్నావ్, అంటే సమాధానం చెప్పవేరా? ఎవరైనా ఏమైనా అన్నారా?"

"అవునమ్మా"- అన్నాడు ఏడుస్తూనే శివ.

"ఎవరు? ఆ రాకేషేనా?"

"వాడే-" తన కన్నీటిని తుడుచుకుంటూ చెప్పాడు శివ.


"ఏమన్నాడు?"

"కుంటి వెధవ్వి, నీకు ఆటలెందుకురా? ఆడదానిలా ఇంట్లో కూర్చొని చింతపిక్కలాడుకోక, నీకీ క్రికెట్ ఎందుకురా- అంటున్న వాడి మాటలకు అక్కడున్నవాళ్లంతా అదేపనిగా నవ్వారు. నా కాళ్లవైపు చూసి నీకు రెండు కాళ్లు కాదురా. ఒకటిన్నరే- అంటూ నన్ను ఏడిపిస్తున్నాడు" రొప్పుతూ చెప్పన్నాడు.

"వాడి దగ్గరకు వెళ్లవద్దని ఎన్నిసార్లు చెప్పాను. అయినా నువ్వు నా మాట వినవు" విసురుగా అంది అర్చన.

"ఏ, నేను ఆడుకోవటానికి వెళ్లకూడదా?" బాధగా ప్రశ్నించాడు.

"అలా ఎవరన్నారురా? వాళ్లు నిన్ను ఏడిపిస్తున్న



## ధైర్యం



తన కొడుకులో మనోధైర్యాన్ని నింపి తద్వారా మంచి ఉద్యోగం సంపాదించుకునేలా చేయాలనుకుని పర్సనాల్టీ డెవలప్‌మెంట్ కోర్సులో చేర్పించాడు తండ్రి. కొన్నాళ్ళ తర్వాత "ఇప్పుడు నీ ధైర్యం ఎలా వుంది?" అని అడిగాడు.

"రేపే వెళ్ళి శైలజకి లవ్ లెటర్ ఇస్తాను" ధైర్యంగా చెప్పాడు కొడుకు.

## అదృష్టం

"ఫెంగ్‌షూయ్ ఆర్టికల్స్ షాపు పెట్టుకుని మొత్తానికి నీ కాళ్ళమీద నువ్వు నిలబడ్డావన్న మాట. గ్రేట్" అన్నాడు అచ్యుతం.

"అదేంకాదు, అదృష్టం కోసం అన్నిరకాల ఆర్టికల్స్ కొని అలంకరించేసరికి మా ఇల్లు ఇలా తయారయింది" చెప్పాడు నిత్యానందం.


– ప్రతాప వెంకట సుబ్బారాయుడు
(సికింద్రాబాద్)

## లేచిపోయింది

"చూడు వదినా! ఆ మీనాక్షమ్మగారి కూతురు ఎలా లేచిపోయిందో."

"అమ్మో! అమ్మో!! ఎవడితో? ఎప్పుడూ? ఇప్పటివరకు ఇక్కడే వుందిగా?" అంది ఆదుర్దాగా.

"అదే వదినా! మనం కబుర్లు చెప్పుకుంటుంటే మధ్యలోనే లేచిపోలా?"



– విన్నా
(కొంగరకలాన్)

ప్పుడు అక్కడికి వెళ్లటందేనికి? ఇంటి దగ్గరే ఆడుకోవచ్చు కదా. వెళ్లటందేనికి, ఏడవటం దేనికి?" ప్రశ్నించింది తన కొడుకుని.

"ఇంటి దగ్గర ఒక్కడినే ఎలా ఆడుకోను. అందుకనే వాళ్ల దగ్గరకు వెళ్తాను. అయినా నేను బాగానే ఆడతాను. కానీ వాడికి నేనంటే పడదు. అందుకనే ఏడిపిస్తున్నాడు-" రాకేష్ మీద బాధనంతా మాటల్లో తెలియపరిచాడు తల్లికి.

"సర్లే, లోపలకు వెళ్లి కాళ్లు చేతులు కడుక్కో. టిఫిన్ పెడతాను" అంటూ కొడుకును లోపలకు పంపింది అర్చన.

అర్చన, శ్రీధర్‌ల ఏకైక సంతానం శివ. శివ పుట్టిన కొంతకాలం వరకు రబ్బరు బొమ్మలా బొద్దుగా, ముద్దుగా ఉండేవాడు. ప్రస్తుతం పది సంవత్సరాల వయసున్నా అతని కుడికాలు మాత్రం ఆరో ఏటి నుండి ఎదగటం మానేసింది. ఏడు సంవత్సరాల వయసు వచ్చేసరికి నడకలో కొంచెం తేడా వచ్చిన అతనిని పరిశీలించి చూసింది అర్చన. కుడికాలు ఎడంకాలు కన్నా కొంచెం సన్నగా, చిన్నగా ఉందనిపించింది. హడలిపోయింది. వెంటనే విషయం భర్తకు చెప్పి ఆసుపత్రికి బయలుదేరింది.

"పోలియో డ్రాప్స్ వేయించారా?" డాక్టర్, శివను పరిశీలించి అడిగిన మొదటిప్రశ్న అది.

"వేయించాం డాక్టర్" ఆందోళనగా చెప్పాడు శ్రీధర్.

"డాక్టర్, ఇది పోలియో కాదు కదా?" ప్రశ్నించింది అర్చన.


"యస్, ఇది ఆ కేసే" అసలు విషయం చెప్పాడు డాక్టర్.

"కానీ, డాక్టర్, డ్రాప్స్ అన్నీ షెడ్యూలు ప్రకారం మర్చిపోకుండా వేయించాము. అయినా పోలియో వస్తుందా?"

"రాదని ఖచ్చితంగా చెప్పలేం."

డాక్టర్ జవాబు విని కుప్పకూలిపోయింది అర్చన. ఒక్కగానొక్క కొడుకు అవిటివాడైపోయాడని అల్లాడిపోయింది.

ఆనాటి నుండి కొంత కుంటుతూ నడుస్తున్న కొడుకుని చూసి ఎంతో బాధపడేది. పోను పోను కొంత మానసికంగా సమాధాన పరుచుకుంది. గుడ్డిలో మెల్ల అన్నట్టుగా మరీ వంగుని నడిచే స్థాయికాదు శివది. మరీ పట్టిపట్టి చూస్తేనే కానీ తెలియదు, అతని అవిటితనం. నడుస్తున్నప్పుడు మాత్రం కొంచెం తేడా తెలుస్తుంది.




అవిటితనంవున్నా శివ ఏనాడు ఎందులోనూ ఎవరికీ తక్కువ కాలేదు. అన్నింటిలో చురుకుగా పాల్గొనేవాడు. ఆటలు బాగానే ఆడతాడు. కానీ ఈమధ్య వాళ్ల పక్కవాటాలోకి కొత్తగా వచ్చిన వారి పుత్రుడే రాకేష్. వీళ్లిద్దరూ ఒకే క్లాసవడం, వాడికన్నా వీడు క్లాసులో అన్నింటా మెరుగనిపించుకోవడం వలన రాకేష్, వాడిని అధిగమించలేక, మానసికంగా సాధించడం మొదలుపెట్టాడు.

కానీ, అసూయని రాకేష్ తన అవిటితనం మీద అస్త్రంగా సంధించటం తట్టుకోలేకపోతోంది శివ పసిమనసు.

మానసికంగా కొంత సర్దుకున్న అర్చన మనసులో మళ్లీ కొత్త ఆలోచనల రాకవలన మనసు స్వాధీనం తప్పుతోంది. ఒకరకంగా ఆ ఆలోచనలు న్యూనతా భావానికి దారితీయించాయి. నలుగురిలోకి తన కొడుకుని తీసుకుని వెళ్లేందుకు మనసు అంగీకరించట్లేదు.

"అమ్మా, మనం ఇక్కడి నుండి వెళ్లిపోదాం. ఆ రాకేష్ కనిపించకుండా ఎక్కడికైనా దూరంగా వెళ్లిపోదాం." అన్నాడు శివ.

సమస్యకు పలాయనం ఒకటే సరైన మందని అనిపించింది ఆ పసివయసుకి. అంతకుమించి ఆలోచించలేని స్థాయి కదా.

"ఎక్కడికీ వెళ్లక్కర్లేదు. అక్కడా ఇంకో వెధవ ఉంటాడు. మనం ఇలాంటి దుష్టులకు దూరంగా ఉండాలిరా. ఈసారి వాడిదగ్గరకు వెళ్లావంటే ఊరుకోను" అని గట్టిగా చెప్పి తన పనిలో పడింది అర్చన.

మొదటినుండి ఈ సంభాషణ అంతా ఆసాంతం వింది పక్కవాటా తులసమ్మ. ఆమె భర్త స్కూలు టీచరు. ఈ సంభాషణ అంతా అనుకోకుండా ఆవిడ చెవిలో పడటంతో ఆవిడలో ఎన్నో ఆలోచనలు రూపుదిద్దుకున్నాయి.

జీవితం నది ఒడ్డున ఆలోచనల చెలమ తవ్వితే అందులో ఊరేదంతా గతమే. అలాగే ఆవిడకు పాతికేళ్ల గతం గుర్తుకువచ్చింది.

అందరిలాగే ఎన్నో ఆశలతో కాపురానికి వచ్చిన తులసమ్మ కొంతకాలానికి గర్భవతైంది. నెలలు నిండి మగబిడ్డను కంది. కానీ పురుటి వాసనపోక ముందే బిడ్డ తనువు చాలించింది. మళ్లీ రెండవసారి గర్భం ధరించిన తులసమ్మకు కాన్పు కష్టమై, అనుకోని పరిస్థితులలో గర్భసంచి తొలగించవలసి వచ్చింది. రెండవ సంతానం కూడా నెలల ప్రాయంలోనే కాలంచేసింది. ఇంక పిల్లలు పుట్టే అవకాశం లేకపోవడంతో వారు పడిన బాధ వర్ణనాతీతం. ఆనాటినుండి ఆవిడకు ఒంటరి బ్రతుకు అలవాటైపోయింది. అదే తన అదృష్టం బాగుంటే కొడుకు చేతికంది వచ్చేవాడు అనుకునేదావిడ అప్పుడప్పుడు.

సంతానం దూరం అయిన కొత్తలో తరచు అదే ఆలోచనలతో బాధ పడే తులసమ్మను ఓరోజు, "ఏమిటి ఆలోచిస్తున్నావ్?" ప్రశ్నించారు భర్త కృష్ణయ్య.

"ఏమీ లేదు." లేదని మాట దాచేస్తున్నా, నేనున్నానంటూ బాధ బయటకు వచ్చేస్తోంది.

"చూడు తులసి, ఎందుకీ బాధ. మనం ఒంటరివారమైపోయామనా?"

"కాదండీ, పుణ్యంకొద్దీ పురుషుడూ, దానంకొద్దీ బిడ్డలూ అంటారు కదా. పూర్వజన్మలో నేను దానం ఏమీ చేయలేదేమో. బిడ్డలు లేకుండా పోయారు."

"పిచ్చిదానా, ఎంత తప్పుగా ఆలోచిస్తున్నావ్? నీకీ విషయం తెలుసా. యోగులంటారు తెలుసా. వారికి మరల జనన మరణాల చక్రం ఉండదు. దైవ సాన్నిధ్యాన్ని చేరుకుంటారు. కానీ కొంతమంది యోగులకు అనుభవించవలసిన కొంత కర్మ ఫలితం మిగిలిపోతుంది. దాన్ని అనుభవించేవరకు వారు మోక్షాన్ని పొందలేరు. అందుకే దానిని అనుభవించి ఇహలోక విముక్తులు కావటానికే మరళ జన్మిస్తూ ఉంటారు. అలాంటి వారు ఎక్కువకాలం జీవించలేరు. వారి శేష కర్మ ఫలితం పూర్తవగానే దైవాన్ని చేరుకుంటారు. అటువంటి దైవత్వాన్ని పొందే ఇద్దరు యోగులకు జన్మను ఇచ్చావు. ఇంతకుమించి ఈ జన్మలకు సార్థకత ఏముంది. నువ్వు అన్నావుచూడు, నేను దానం చెయ్యలేదేమోనని, కాదు తులసీ, నువ్వు చేసిన దానం అనన్యం. అందుకే యోగులకు జన్మనిచ్చి వారికి మోక్షాన్ని అందించావు. నిజానికి మనం అదృష్టవంతులం. అందుకు ఆనందించాలి కానీ బాధపడకూడదు."

స్థితప్రజ్ఞత సాధించిన కృష్ణయ్యగారి మాటలు కొంత ఊరట కలిగించాయామెకు.

నాటి నుండి అప్పుడప్పుడు బాధ తనను పలకరిస్తున్నా కాలం ఇచ్చిన ఓదార్పుతో మామూలు మనిషయింది తులసమ్మ.

గతం నుండి వర్తమానంలోకి వచ్చిన తులసమ్మ మర్నాడు నీళ్ల దగ్గర కలిసిన అర్చనను-

"ఏమ్మా, ఏంటి నిన్న శివ ఏడుస్తున్నాడు, ఏమైంది?" అడిగింది ఆవిడ తను ఏమి చెప్తుందోనని.

"ఏమీ లేదు, ఎవరో ఏదో అన్నారుట. రోజూ ఉండేదే" ముక్తసరిగా జవాబిచ్చింది అర్చన.

"ఏమన్నారుట?" పూర్తిగా చెప్పేవరకు వదలనన్నట్లు అడిగింది తులసమ్మ.

"నా ఖర్మ. ఏనాడో పాపం చేసుకుని ఉంటాను. ఇలాంటి పిరికి వెధవను కన్నాను. బయట మనుషుల్ని రాపాడించే రౌడీ వెధవలు పుడుతున్న కాలంలో ఇంత పిరికి వెధవ ఎలా బ్రతుకుతాడో చెప్పండి పిన్నిగారు. విసనకర్రతో ఒకటంటే, వీసుడురాయితో నాలుగనేలా ఉండాలి. అందునా అవిటితనం. ఏమైపోతాడోనని ఒకటే బాధగా ఉంటోంది" ఒక్క గుక్కలో గబగబ చెప్పేసింది.

"అంటే వాడి అవిటితనం గురించి నీకు బాధగా ఉందా?" మళ్లీ ప్రశ్నించింది తులసమ్మ.

"బాధ మాటేమిటోగానీ, భయంగా ఉంటోంది. మా ఇంట్లో ఇటుగానీ, అటుగానీ ఈ అవిటితనం ఎవరికీలేదు. నా అదృష్టానికి ఇదెక్కడనుండి దాపురించిందో?" కొంచెం నిష్ఠూరంగానే పలికింది. ఆ మాటల వెనక దాగిన న్యూనతాభావాన్ని గ్రహించింది తులసమ్మ.

"ఏం చేస్తాంలేమ్మా. జీవితం అంటే కష్టసుఖాల కలగలపే కదా. సరేగానీ, పనయ్యాక మాకు తెలిసిన వారింటికి వెళ్లాలి, నాకు తోడు వస్తావా?" అడిగింది తులసమ్మ.

ఎప్పుడూ ఏ సాయం అడగని తులసమ్మ అలా అడిగేసరికి- "వస్తా పిన్నిగారూ, మీరు వెళ్లేప్పుడు పిలవండి"- అంటూ బిందె పుచ్చుకుని ఇంట్లోకి నడిచింది అర్చన.

"పిన్నిగారూ, మీకు పిల్లలు పుట్టలేదని ఎప్పుడైనా బాధ కలగలేదా?" దారిలో ప్రశ్నించింది అర్చన.

"కలగలేదమ్మా, ఎందుకంటే నేను ఇద్దరికి జన్మనిచ్చిన తల్లిని కాబట్టి"- ఏ భావం లేకుండా సామాన్యంగా పలికింది తులసమ్మ నడుస్తూనే.

"అయితే మీ పిల్లలు ఏరి? ఎప్పుడూ కనిపించకపోతే లేరనుకున్నాను. ఎక్కడ ఉంటున్నారు?" ఆత్రంగా అడిగింది అర్చన.

"అక్కడమ్మా"- అంటూ ఆకాశాన్ని చూపింది తులసమ్మ.

"అంటే..."- సగంలోనే ఆగిపోయింది అర్చన.

"అవునమ్మా, దైవత్వాన్ని నింపుకుని వెళ్లిపోయారు. నేను ఇద్దరు యోగులకు జన్మనిచ్చాను." అంటూ గర్వంగా చెప్పిందావిడ.


అంతా విన్న అర్చన- "సారీ పిన్నిగారూ, మీకీ విషయం అనవసరంగా గుర్తుచేసి బాధ కలిగించానేమో" అంది.

"బాధెందుకమ్మా, దేవుడిని తలుచుకుని బాధ ఎందుకు?" అంటున్న ఆవిడ ఆత్మ ధైర్యానికి ఆశ్చర్యపోయింది అర్చన.

★ ★ ★

"రండి రండి, చాలాకాలం అయ్యింది మిమ్మల్ని చూసి" రాధమ్మ సాదరంగా ఆహ్వానించింది వారిద్దరిని.


"బావున్నారా?"




## ఐస్‌బార్

బీరు, బ్రాందీ, విస్కీలు తాగితే కిక్కు వస్తుందని అందరికీ తెలిసిందే! అయితే జిల్ మనిపించే బెర్లిన్ మంచుగడ్డల మధ్య బీరు తాగితే... ఓహ్! చెప్తుంటేనే థ్రిల్లింగ్‌గా వుంది కదూ! బార్‌కి వెళ్ళి బ్రాందీ తాగాలనుకునే బీరుబాబులకోసం బెర్లిన్‌లో ఓ వ్యక్తి మంచు గడ్డలమధ్య ఓ ఐస్ బార్ ఓపెన్ చేశాడు. 1998లో డానీమేకర్ అనే వ్యక్తి విదేశీ యాత్రికులకోసం ఈ చక్కని బార్‌ని పెట్టాడు. ఎంతో కష్టపడి పని చేసినవాళ్ళు ఇక్కడికి వచ్చి రిలీఫ్ అవుతారుట. షాంపియన్ ఒంపుకొని చలిలో ఓ పెగ్ వేసుకుంటే ఆ థ్రిల్లే వేరంటున్నారీ మందుబాబులు. ఈ ఒక్క శీతాకాలంలోనే కాదు, వేసవికాలంలో విస్కీ, చలికాలంలో షాంపియన్, వర్షాకాలంలో బీర్ ఇలా అన్నికాలాల్లోనూ అన్నీ లభించే ఈ ఐస్‌బార్‌లో ఏటా పదిలక్షల మంది పార్టీ చేసుకుంటారుట. అదీ విశేషం మరి! మరి మీరూ జిల్ మనిపించే మంచుగడ్డల మధ్య బీరు సేవించాలనుకుంటే ఓసారి బెర్లిన్ వెళ్ళిరండి!

– శశి






## తెలీని సంగతులు

- ★ 'వాట్ ఉమెన్ వాంట్స్' అనే సినిమాకి మన్మథుడు కాపీ అని ఎవరికీ తెలీదు.
- ★ నువ్వే...నువ్వే సినిమా కూడా మరో ఇంగ్లీషు సినిమాకి డిటో డిటో!
- ★ త్రివిక్రమ్ శ్రీనివాస్ చాలా తెలివైనవాడు. ఏది, ఎక్కడ, ఎప్పుడు ఎలా కొట్టాలో తెలిసినవాడు. దొరక్కుండా రాస్తూ అటు పేరు, ఇటు డబ్బూ రెండూ సంపాదించేస్తున్నాడు.
- ★ ఇండస్ట్రీలో సబ్జెక్ట్ వీక్ అయి మెంటల్‌గా బాధపడిన రచయిత(త్రు)ల సంఖ్య నాలుగువందల రెండుమందిట!

## పోలికలు

ఒక తల్లికి పుట్టిన పిల్లల్లోనే పోలికలుండవు. ఏ ఒక్కరూ ఒకేలా వుండరు, వారి మనస్తత్వాలు ఒకేలా వుండవు. కానీ ఎందుకో సినిమాల్లో మాత్రం పోలికలు బాగా కనిపిస్తాయి. కానీ కొందరే అవి గుర్తిస్తారు. రీసెంట్‌గా విడుదలైన సినిమాల్లోకి వెళితే గోల్‌మాల్ సినిమా లైన్ వీడె వడండీ బాబూలా, కబడ్డీ...కబడ్డీ' లగాన్‌లా, ఒక్కడు సినిమా చూడాలని వుందిలా, ఇలా.. ఇలా పోలికలు. లైన్, బేస్ ఒక్కటే. సీన్స్, సాంగ్స్, స్టార్స్ వేరే. అంటే మన ప్రొడ్యూసర్స్‌కి తెలుసు పిచ్చి జనాలు గుర్తు పట్టలేరని. వాళ్ళలా తీస్తూనే వుంటారు. మనమలా చూస్తూనే వుంటాం.

– శశి




నవ్వుతూ పలకరించింది తులసమ్మ.

"ఆఁ ఆఁ.. బాగానే ఉన్నాం. మీరేంటి ఈమధ్య అసలు కనపడడమే మానేసారు" ఈవిడ రాక చాల ఆనందం కలిగించింది రాధమ్మకు.

"పని వత్తిడి, రావాలన్నా కుదరటంలేదు. అన్నట్టు ఈవిడ అర్చన అని మా పక్కవాటాలో ఉంటున్నారు. తోడుకోసం తీసుకువచ్చాను." అంది అర్చనను పరిచయం చేస్తూ.

"అలాగా, అర్చనగారూ మేమూ మీలాగే తులసమ్మగారి పక్కవాటాలో పాతికేళ్ల క్రితం అద్దెకు ఉండేవాళ్లం. నాటి నుండి మా స్నేహం సాగుతూనే ఉంది. ఇంత మంచి మనిషి పక్కనుండటం ఒకప్పుడు మా అదృష్టం, ఇప్పుడు మీది" అంది నవ్వుతూ రాధమ్మ.

"అవునూ, మీ అబ్బాయేడి?" ప్రశ్నించింది తులసమ్మ.

"మావాడా. లోపల ఉన్నాడు. వాడికే భోజనం ఏర్పాటు చేస్తున్నాను" అంటూ కంచం పుచ్చుకుని లోపలి గదిలోకి వెళ్తూ "రండి, ఇక్కడ కూర్చుందాం" అంది రాధమ్మ.

లోపల పరిస్థితి చూసి ఒక్కసారి ఉలిక్కిపడింది అర్చన. గొలుసులతో కట్టేసి పిచ్చిచూపులు చూస్తున్న పాతికేళ్ల మనిషిని చూసి అవాక్కయిపోయింది. అతనికి రాధమ్మ అన్నం ముద్దలు చేస్తూ నోట్లో పెడుతోంది. ఉండి ఉండి మంచినీళ్లు పట్టిస్తోంది. అన్నం పెట్టటం పూర్తయ్యాక మూతి తుడిచి పడుకోమని సైగ చేసి పడుకోబెట్టింది ఆవిడ వాళ్ల అబ్బాయిని. ఇదంతా చాలా ఆశ్చర్యంగా గమనిస్తోంది అర్చన.

"అతనేనా మీ అబ్బాయి" అడిగింది అర్చన.

"అవును తల్లి, కాస్త మతిస్థిమితం తక్కువ. అందుకే యిలా-" జవాబిచ్చింది రాధమ్మ.

"మీ పెద్దాడెక్కడ ఉంటున్నాడు" అడిగింది తులసమ్మ.

"అదే చెప్పాలనుకుంటున్నాను. వాడికి బొంబాయి బదిలీ అయ్యిందిట. మేము పెద్దవాళ్లం అవుతున్నాం. కానీ మా గురించేం పట్టించుకునే స్థితిలో లేడు వాడు. మా జీవితాలకు ముగింపేమిటో?"- ఆవేదన కలిసిన గొంతు ఆర్ద్రంగా పలికింది.

"మీ జీవితాలకేం, ఎవ్వరి మీద ఆధార పడకుండా సాగిపోతుంది" ఓదార్చింది తులసమ్మ.

కొంత సేపుండి ఇంటికి బయలుదేరారు ఇద్దరూ. అక్కడ ఉన్నంత సేపూ, ఆవిడ అనుక్షణం తన కొడుకుని పిలు కావాలో చేస్తూ, చూస్తూ కొంచెం కూడా విసుగులే కుండా నవ్వుతూ గడపటం చూసి మనసులోనే మెచ్చుకుందావిడను, అర్చన.

"పిన్నిగారూ, ఆవిడ తన కొడుకు గురించి ఎంత శ్రద్ధ సూచిస్తోందండీ" ఆశ్చర్యం ప్రకటించింది అర్చన.

"ఆ కొడుకే పంచప్రాణాలమ్మా ఆవిడకి. రోజులో మూడువంతులు అతని సేవలోనే గడుస్తుంది రాధమ్మ. అస్సలు విసుగు చూపించదు. దేవుడి సేవలా భావించి చేస్తోంది. తాను ఏనాడు యిలాంటి కొడుకుని కన్నందుకు మాటవరసకు కూడా బాధపడలేదు. కానీ వయసు పైబడుతోంది కదా, అందుకే దేవునికి ఒకటే మొక్కుతోంది" అంది తులసమ్మ.

"ఏమిటి?"

"ఏమీలేదు. తనకళ్లెదురుగా వాళ్లబ్బాయిని తీసుకుపొమ్మని. తను పోయాక అతని పరిస్థితి ఏంటో ఆమెకు తెలుసు. అందుకే తనకంటే ముందుగా అతను వెళ్లిపోవాలనుకుంటోంది" తులసమ్మ పలికింది.

"అయినా, యింకెంతకాలం ఆవిడ మాత్రం సేవ చేస్తుందిలెండి? విసుగు పుట్టదూ..." అర్చన మాటలకు మధ్యలోనే అడ్డుతగిలింది తులసమ్మ.

"తప్పు అర్చనా, నీ ఆలోచన తప్పు. పిల్లలకున్న శారీరక వైకల్యం తల్లికేనాడు చిరాకు అనిపించకూడదు. ముఖ్యంగా, వారిని చూసి నలుగురు ఏమైనా అంటారేమోననే న్యూనతా భావం అసలు కలగకూడదు. దేవుడిచ్చిన శారీరక వైకల్యాన్ని చూసి ఎగతాళిచేసే, ఆలోచనా వైకల్యం, ప్రవర్తనా వైకల్యం ఎవరికైనా కలగవచ్చేమోకానీ, దానిని చూసి బాధపడే మనస్తత్వం తల్లికి ఉండకూడదు. అసలా భావనే పసివాడి మనసులో కలగకుండా చేసి నలుగురికి తీసిపోని విధంగా తల్లి తయారు చేయాలి.

రాధమ్మ గారిని చూసావా? ఆవిడలో ఏకోశానా న్యూనతా భావంలేదు. ఎవ్వరైనా ఏమైనా అన్నాగానీ, కనీసం పట్టించుకోనట్టుండే ఆవిడ నిజంగా ఆదర్శ మాతృమూర్తి.

పిల్లల శారీరక వైకల్యాన్ని చూసి ఎగతాళి చేసే వారి పద్ధతికి, వైఖరికి పట్టిన వైకల్యానికి నిజంగా మనం జాలిపడాలి. వారికన్నా వీరే వేయింతలు అదృష్టవంతులు. ప్రవర్తనవలన మనిషికి వచ్చే వైకల్యం కంటే, దేవుడిచ్చే శారీరక వైకల్యమే మంచిదేమో.." అలా చెప్తున్న తులసమ్మ మాటలు వింటుంటే, ఆవిడ తనను రాధమ్మగారింటికి ఎందుకు తీసుకు వెళ్లిందో కొంచెం కొంచెం అర్థం అవుతోంది అర్చనకు.

★